విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA


రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 31 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో


# రేవంత్ మార్క్..!

## ఒక్క దెబ్బతో ఆ విమర్శలకు చెక్

న్యూఢిల్లీ:ప్రజా స్వేచ్ఛ

ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో జాతీయ స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి తనదైన మార్క్ చూపించినట్లు తెలుస్తోంది. ఇండియా కూటమిని ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడంలో సక్సెస్ అయ్యారని చెప్పొచ్చు. ఇప్పటికే ఎన్డీఏ కూటమికి నుంచి రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి బరిలో నిలపడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు విశ్లేషకులు అంటున్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపికతో సీఎం రేవంత్ రాహుల్ గాంధీతో గ్యాప్ ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టడంతో పాటు ఏపీ సీఎం చంద్రబాబును ఇరకాటంలో పెట్టినట్లు తెలుస్తోంది. గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి చెందిన పీవీ నరసింహా రావుకు ప్రధాని అవకాశం రావడంతో రాజకీయంగా టీడీపీకి కాంగ్రెస్ బద్ధ శత్రువు అయినప్పటికీ ఎన్టీఆర్ పీవీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి తన గొప్పతనాన్ని చాటుకున్నారు.ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాలకు చెందినటువంటి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన సీఎం చంద్రబాబు, జనసేన ఛీఫ్ పవన్ కల్యాణ్‌తో పాటు కిషన్ రెడ్డి బండి సంజయ్ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీంతో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌ను ఇరుకున పెట్టినట్లు అయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేయడంలో కీరోల్ పోషించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఒక నిర్ణయంతో అటు ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలను ఇరుకన పెట్టడంతో పాటు రాజకీయ విమర్శలకు చెక్ పెట్టారని విశ్లేషకులు అంటున్నారు. మరి ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నటువంటి చంద్రబాబు, పవన్ ఏ విధంగా స్పందిస్తారు..? ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తారా లేదా అన్నది ఆసక్తిగా మారింది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 31 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ

విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ -మిగతా 3 లో



## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

- రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

న్యూఢిల్లీ,

భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్దిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల -మిగతా 3 లో



## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

- తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చిపోయావా
- యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ -మిగతా 3 లో



### వానాకాలంలో అకాల వర్షాలతోనే


## మేడిగడ్డ కుంగింది

- కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు
- విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
- ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**హైకోర్టులో హరీష్ రావు, కేసీఆర్, తరపున న్యాయవాది వాదనలు**

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని -మిగతా 3 లో



### ఢిల్లీ సీఎం రేఖాగుప్తాకు

## భద్రత పెంపు

- Z-కేటగిరీ సెక్యూరిటీ

న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ

ఢిల్లీ సీఎం రేఖాగుప్తా పై దాడి జరిగిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి'(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి.. కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఢిల్లీ సీఎం భద్రతపై ఆందోళనలను -మిగతా 3 లో



## ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

- రైతులకు బండి సంజమ్ సమాధానం చెప్పాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**కరీంనగర్,** ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యూరియా సరఫరా కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రం చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇక్కడున్న కేంద్రమంత్రులు కూడా పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల వారికున్న నిబద్ధత ఇదేనా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో -మిగతా 3 లో

## సింహం బయటకు వచ్చేది వేటాడేందుకే..!

- మధురై బహిరంగ సభలో నటుడు విజయ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



- సింహం సింగిల్‌గానే వస్తుంది
- మా పోటీ డీఎంకెతోనే
- బీజేపీ తమిళనాడుకు చేసిందేమీ లేదు
- మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన

మధురై

తమిళ నటుడు విజయ్ పార్టీ తమిళగ వెట్రి కజగం మధురైలో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన పార్టీ రహస్య ఒప్పందాలు చేసుకునే పార్టీ కాదని.. పొత్తుల కోసం అబద్ధాలు చెప్పడం, ప్రజలను మోసం చేసే పార్టీ కాదన్నారు. తమిళనాడు ప్రజలు, మహిళల, యువత తనతోనే ఉన్నారన్నారు. టీవీకే రాజకీయ లాభం కోసం కాకుండా.. ప్రజల సమస్యలను తీర్చేందుకు ఏర్పడిన పార్టీయేనన్నారు. తన ప్రసంగంలో తమిళనాడు మత్స్యకారులపై శ్రీలంక -మిగతా 3 లో

## తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

- కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా
- సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి -మిగతా 3 లో



### స్కాంగ్రెస్ మహా దోపిడీని

## ఎండగడుతాం

- మీరు చెయ్యబోతున్న ప్రజా ధనం దోపిడీని ఖచ్చితంగా అడ్డుకుంటాం.
- ఢిల్లీకి మూటలు పంపుతు పదవిని కాపాడుకోవడానికే మీరు పడుతున్న తాపత్రం
- సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

గోదావరి జలాలతో మూసీ నదిని 365 రోజులు పారిస్తామని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా గోదావరి నీళ్లను హైదరాబాద్‌కి దగ్గర్లోని కొండపోచమ్మ సాగర్‌కి తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని కేటీఆర్ గుర్తు చేశారు. కొండపోచమ్మ సాగర్ నుండి గండిపేట చెరువుకి గోదావరి నీళ్లను తేవడానికి 2022 లోనే రూ. 1,100 కోట్లతో ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు. -మిగతా 3 లో



## ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు


- ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్

బెల్లంపల్లి, ప్రజా స్వేచ్ఛ

: మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. -మిగతా 3 లో

# ఢిల్లీలో మరోసారి స్కూళ్లకు బాంబు బెదిరింపు..


## వారంలో మూడోసారి



**న్యూఢిల్లీ:ప్రజా స్వేచ్ఛ**
దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి స్కూళ్లకుబాంబు బెదిరింపులు వచ్చాయి. గురువారం ఉదయం ప్రసాద్ నగర్‌లోని ఆంధ్రా స్కూల్ సహా ఆరు పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు, ఫైర్ సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ హుటాహుటిని ఆయా పాఠశాలల్లో గాలింపు చేపట్టాయి. ద్వారక సెక్టార్‌లోని బీజీఎస్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్, మ్యాక్స్‌ఫోర్ట్, ఇంద్రప్రస్థ ఇంటర్నేషనల్ స్కూల్, ఛావ్లాలోని రావ్ మాన్ సింగ్ సీనియర్ సెకండరీ స్కూల్ స్కూళ్లలో బాంబులు పెట్టామంటూ బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీలోని స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులు రావడం వారం రోజుల్లో ఇది మూడోసారి. బుధవారం 50కిపైగా స్కూళ్లకు దుండగులు మెయిల్ బెదిరింపు చేశారు. టెర్రరైజర్స్ 111 అనే గ్రూపు వివిధ స్కూళ్లకు మెయిల్ చేసినట్లు తెలుస్తోంది. డీపీవీ పబ్లిక్ స్కూల్, ఫెయిత్ అకాడమీ, డూన్ పబ్లిక్ స్కూల్, సర్వోదయ విద్యాలయతో పాటు ఇతర స్కూళ్ల బెదిరింపులు వచ్చాయి. 25 వేల డాలర్లు ఇవ్వాలంటూ ఆ బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు.క్రిప్టోకరెన్సీ రూపంలో 5వేల డాలర్లు ఇవ్వాలంటూ అదే గ్రూపు ఆగస్టు 18వ తేదీన బాంబు బెదిరింపులకు పాల్పడింది. ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేటర్స్‌కు బెదిరింపు గ్యాంగ్ బల్క్ మెయిల్ పంపింది. ఐటీ సిస్టమ్స్‌ను ఉల్లంఘించినట్లు తెలిపారు. స్కూల్ ఆవరణల్లో 48 గంటల్లోగా బాంబులు పేల్చుతామని మెయిల్‌లో పేర్కొన్నారు. మేం టెర్రరైజర్స్ 111 గ్రూపుకు చెందినవాళ్లమని, మీ బిల్డింగ్‌లో పేలుడు పదార్థాలు అమర్చామని, క్లాస్‌రూమ్‌లూ.. ఆడిటోరియంలు, స్టాఫ్ రూమ్‌లు, స్కూల్ బస్సులను శక్తివంతమైన సీ4 బాంబులతో పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు.

# మన రాకెట్‌లో.. మన వ్యోమగామి..
# త్వరలో అంతరిక్షంలోకి వెళ్తాడు

## శుభాంశు శుక్లా




**న్యూఢిల్లీ: ప్రజా స్వేచ్ఛ**
ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్లనున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.ఆక్సియం-4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు. అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిందన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం కూడా చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం .. మన దేశం చేపట్టే అంతరిక్ష ప్రయోగాలకు ఉపయుక్తంగా ఉంటుందని శుక్లా పేర్కొన్నారు. గగన్‌యాన్‌తో పాటు భారతీయ అంతరిక్ష కేంద్రం ప్రాజెక్టులో తన అభవనం కీలకం కానున్నట్లు చెప్పారు. తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవుతుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని ఎలా గురుత్వాకర్షణలో ఉంచాలన్న విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# భారత్‌పై అదనపు సుంకాలు తెలివి తక్కువ చర్య



**న్యూఢిల్లీ:ప్రజా స్వేచ్ఛ**
: రష్యా చమురు కొనుగోలు చేస్తుందంటూ భారత్ పై ట్రంప్ అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. యూఎస్ నిర్ణయాన్ని పలుదేశాలు ఖండించాయి. కక్షపూరితంగా భారత్ పై అదనపు సుంకాలు విధించడం సరైన పద్ధతి కాదని రష్యా ఖండించింది. తాజాగా భారతదేశంపై ట్రంప్ సుంకాలు విధించడాన్ని అమెరికా అగ్ర ఆర్థికవేత్త జెఫ్రీ సాచ్స్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది తెలివి తక్కువ పనిగా అభివర్ణించారు. అమెరికా విదేశాంగ విధానంలో అత్యంత తెలివి తక్కువ చర్యగా పేర్కొన్నారు.భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించడం ఏ మాత్రం భావ్యం కాదన్నారు. ట్రంప్ పారిపాలన చర్యను ఖండించారు. భారతదేశంపై తొలుత ట్రంప్ 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఆసియాలోని భారత్ టాప్ స్థానంలో నిలిచింది. మొత్తం 50 శాతం సుంకం విధించారు. అయినా కూడా రైతుల కోసం భరిస్తామని ప్రధాని మోడీ అన్నారు. తమకు అన్నదాతలే ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. అయితే రష్యాను కంట్రోల్‌లోకి తెచ్చేందుకే భారత్‌పై భారీగా సుంకాలు విధించినట్లు వైట్‌హౌస్ క్లారిటీ ఇచ్చింది.

# ఇమ్రాన్‌ఖాన్‌కు ఎనిమిది కేసుల్లో బెయిల్



**ఇస్లామాబాద్ ప్రజా స్వేచ్ఛ**
: మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్తాన్ సుప్రీంకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. మే 9 నాటి హింసకు సంబంధించిన ఎనిమిది కేసుల్లో బెయిల్ ఇచ్చింది. 2023 మే 9న లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇస్లామాబాద్‌లో ఇమ్రాన్‌ఖాన్‌ను నిర్బంధించడంతో ఆయన మద్దతుదారులు విధ్వంసానికి, హింసకు పాల్పడ్డారు. ఈ అల్లర్లలో పాకిస్తాన్ తెహ్రీక్- ఇ- ఇన్సాఫ్ పార్టీ, నేతల పాత్ర వుందన్న ఆరోపణలపై ఇమ్రాన్‌ఖాన్ సహా పలువురు నేతలపై అనేక కేసులు నమోదయ్యాయి. పార్టీ అధినేతకు ఇక ఒక కేసు (అల్ ఖదీర్ కేసు)లో బెయిల్ రావాల్సి వుందని ఖాన్ తరపు అంతర్జాతీయ ప్రతినిధి జుల్ఫికర్ బుఖారి చెప్పారు. తాజాగా బెయిల్ వచ్చినా జైలు నుండి విడుదల కావడానికి అవకాశం లేదని తెలిపారు. 2022 ఏప్రిల్‌లో పదవి నుండి వైదొలగిన తర్వాత మాజీ ప్రధానిపై అనేక కేసులు నమోదయ్యాయి. 2023 ఆగస్టు నుండి ఆయన జైలులోనే ఉన్నారు. ప్రస్తుతం అల్ ఖదీర్ అవినీతి కేసులో శిక్షను అనుభవిస్తున్నారు.

# భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ




**న్యూఢిల్లీ:ప్రజా స్వేచ్ఛ**
భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ చేస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుందని గడ్కరీ వివరించారు. హైడ్రోజన్ రోడ్డు రవాణాకు మాత్రమే పరిమితం కాకుండా రైల్వే, విమానయాన రంగంలో ఉపయోగించనున్నట్లు చెప్పారు. రైళ్లు హైడ్రోజన్‌తో నడుస్తాయని.. విమానాలు హైడ్రోజన్‌తోనే ఎగురుతాయన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుందన్నారు. భారతదేశం ఇటీవల జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమేకర్‌గా అవతరించింది. అమెరికా ఆటో పరిశ్రమ విలువ దాదాపు రూ.78 లక్షల కోట్లు, చైనా విలువ రూ.49 లక్షల కోట్లు. భారతదేశం విలువ రూ.22 లక్షల కోట్లు అని గడ్కరీ చెప్పారు.కొద్దిరోజుల కిందట మెర్సిడెస్ గ్లోబల్ చైర్మన్ కంపెనీ భారతదేశంలో ఎలక్ట్రిక్ మెర్సిడెస్ కార్లను తయారు చేస్తుందని తనతో చెప్పారని ఆయన అన్నారు. విద్యుత్, బయో ఇంధనం, హైడ్రోజన్ టెక్నాలజీని పెద్ద ఎత్తున అవలంబిస్తే, భారతదేశం కార్బన్ న్యూట్రాలిటీ వైపు వేగంగా అడుగులు వేయడమే కాకుండా ఉద్యోగాలను సృష్టించడం, పర్యావరణాన్ని కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని గడ్కరీ చెప్పారు. నేడు హైడ్రోజన్ ధర కిలోకు 5-6 డాలర్లు ఉందని గడ్కరీ చెప్పారు. కానీ, దాన్ని కిలోకు డాలర్‌కు తగ్గిస్తే భారతదేశం చమురు ఉత్పత్తి చేసే దేశాల హోదాను కూడా సాధించగలదన్నారు. దాంతో భారతదేశాన్ని ఇంధన దిగుమతి చేసుకునే దేశం నుంచి ఇంధన ఎగుమతి చేసే దేశంగా మార్చవచ్చన్నారు. హైడ్రోజన్‌ను స్వీకరించడంలో అతిపెద్ద సమస్య ఫిల్లింగ్ స్టేషన్లు, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయడమేనన్నారు. ఈ రంగాల్లో వెంటనే, పెద్ద ఎత్తున పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

# బెంగళూరులో యాపిల్ తొలి రిటైల్ స్టోర్

## ఓపెనింగ్‌కి ముహూర్తం ఖరారు..



**న్యూఢిల్లీ: ప్రజా స్వేచ్ఛ**
దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబైలో రిటైల్ స్టోర్ల ను తెరిచిన సంస్థ.. ఇప్పుడు మూడో స్టోర్‌ను బెంగళూరు లో ఓపెన్ చేసేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ముహూర్తం కూడా ఖరారు చేసింది. వచ్చే నెల అంటే సెప్టెంబర్ 2వ తేదీన బెంగళూరులో తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ తాజాగా ప్రకటించింది. ఈ స్టోర్ బెంగళూరులోని ఫీనిక్స్ మాల్‌లో ఉంది.


**యాపిల్ కళ్లు చెదిరే డీల్..**
భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోన్న యాపిల్ సంస్థ.. బెంగళూరులో భారీ ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. బెంగళూరు లో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్ కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది.9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

# ఇండియాతో వాణిజ్యం కీలకమైంది



**న్యూయార్క్ ప్రజా స్వేచ్ఛ**
భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది.విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

# ఢిల్లీ పోలీసు కమీషనర్‌గా సతీష్ గోల్చా నియామకం



**న్యూఢిల్లీ:ప్రజా స్వేచ్ఛ**
ఢిల్లీ పోలీసు కమీషనర్‌గా సతీష్ గోల్చా ను నియమించారు. ఢిల్లీ పోలీసు శాఖలో ఆయన 26వ కమీషనర్. సతీష్ నియామకంపై కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి ఘటన జరిగిన నేపథ్యంలో.. పోలీసు కమీషనర్‌ను మార్చేశారు. సతోష్ గోల్చా 1992 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్. అదనపు కమీషనర్‌గా చేస్తున్న ఎస్బీకే సింగ్ స్థానంలో సతీష్‌ను నియమించారు. హోం గార్డ్స్ డీజీగా ఉన్న ఎస్బీకే సింగ్ కు ఆగస్టు ఒకటో తేదీన అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్బీకే సింగ్‌ది 1988 బ్యాచ్. అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, యూటీ కేడర్‌కు చెందిన ఆఫీసర్ ఆయన.ఐపీఎస్ ఆఫీసర్ సతీష్ గోల్చా కూడా ఏజీఎంయూటీ కేడర్ వ్యక్తే. ఢిల్లీ పోలీసు శాఖ ఆయన వివిధ హోదాల్లో చేశారు. డీసీపీ, జాయింట్ కమీషనర్, లా అండ్ ఆర్డర్ స్పెషల్ కమీషనర్‌గా చేశారు. 2020లో ఈశాన్య ఢిల్లీలో అల్లర్లు జరిగిన సమయంలో ఆయన స్పెషల్ కమీషనర్‌గా చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో ప్రిజన్స్ శాఖ డీజీగా చేశారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి తరువాయి)

సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్) ఉప రాష్ట్రపతి

అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

(మొదటి తరువాయి)

రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి తరువాయి)

పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్పుందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# వానకాలంలో అకాల వర్షం తోనే మేడిగడ్డ కుంగింది

(మొదటి తరువాయి)

కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్‌ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# ఢిల్లీ సీఎం రేఖాగుప్తాకు భద్రత పెంపు

(మొదటి తరువాయి)

రేకెత్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఢిల్లీ సీఎం భద్రతను పెంచింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ తో Z-కేటగిరీ భద్రతను కల్పించింది. దీంతో ఇవాళ ఉదయం సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సీఎం నివాసానికి చేరుకుంది. సీఎంకు 24 గంటలూ రక్షణ కల్పించేందుకు ముఖ్యమంత్రి నివాసంతోపాటూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున మోహరించారు. సీఆర్‌పీఎఫ్‌తోపాటూ ఢిల్లీ పోలీసులు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ సీఎంకు నిరంతరం రక్షణ కల్పించనున్నారు. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి'(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి.. కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సీఎం తలకు స్వల్ప గాయమైంది. అక్కడ ఉన్నవారు అతడిని బంధించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కేసు నమోదుచేశారు. నిందితుడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్‌భాయ్ సకారియా(42)గా గుర్తించారు. అతడు జంతు ప్రేమికుడిగా తెలుస్తున్నది.

# తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

(మొదటి తరువాయి)

చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-బీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ-ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు- అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు- మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పొ ఒప్పొ అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటానని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# ప్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

(మొదటి తరువాయి)

కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్-బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్‌ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్‌ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.

# స్కాంగ్రెస్ మహా దోపిడీని ఎండగడుతాం

(మొదటి తరువాయి)

మూసీ నదికి చేరే 2000 ఎంఎల్‌డీ మురికి నీటిని శుద్ధి చెయ్యడం కోసం మొత్తం 36 ఎస్టీపీల నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మూసీలో ఐదు కిలోమీటర్ల మేర నాగోల్ ప్రాంతంలో సుందరీకరణ చేసింది, మూసీ నది ఒడ్డున ఉప్పల్ భాగాయత్‌లో శిల్పారామం ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మొత్తం రంగమంతా కేసీఆర్ ప్రభుత్వం సిద్ధం చేసి, రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే స్కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్‌ని రూ. 1,50,000 కోట్లకు పెంచి తెరలేపిన మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. మీరు చెయ్యబోతున్న ప్రజా ధనం దోపిడీని ఖచ్చితంగా అడ్డుకుంటాం. ఢిల్లీకి మూటలు పంపుతూ పదవిని కాపాడుకోవడానికే మీరు పడుతున్న తాపత్రయం, దానికి నగర అభివృద్ధి అనే అందమైన ముసుగు అన్నీ ప్రజలు గమనిస్తున్నారు. ఒక వైపు నోరు తెరిస్తే కాళేశ్వరం కూలిపోయింది అని పచ్చి అబద్దాలు చెబుతూ మరోవైపు అదే కాళేశ్వరంలో అంతర్భాగం అయిన కొండపోచమ్మ సాగర్ నుండి గోదావరి నీటిని తీసుకుంటాం అని చెప్పడం కూడా విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

# ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమితి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## సింహం బయటకు వచ్చేది వేటాడేందుకే..!

(మొదటి తరువాయి)

నావికాదళం చేసిన దాడులను సైతం ప్రస్తావించారు. ఇప్పటి వరకు 800 మంది మత్స్యకారులపై దాడి జరిగిందని విజయ్ పేర్కొన్నారు. కచ్చతీవు ద్వీపాన్ని తిరిగి తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల డిమాండ్ మాత్రమే కాదని.. తమిళనాడు గౌరవానికి సంబంధించిందన్నారు.మీరు కచ్చతీవు దీవులను తీసుకురాగలరా? అని ప్రధానిని ప్రశ్నించారు. బీజేపీ తన సైద్ధాంతిక శత్రువని.. డీఎంకే రాజకీయ ప్రత్యర్థి అని విజయ్ స్పష్టం చేశారు. టీవీకే తక్షణ రాజకీయ లాభం కోసం స్థాపించలేదని.. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పోరాడుతుందన్నారు. టీవీకే చీఫ్ తన ప్రసంగంలో సామాజిక సమస్యలను ప్రస్తావించారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతే తమ పార్టీ తొలి ప్రాధాన్యమని.. రైతులు, యువత, లింగమార్పిడి సమాజం, నిస్సహాయ వృద్ధులు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి ప్రత్యేక మద్దతు ఇచ్చే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉందని విజయ్ అన్నారు. విజయ్ తన ప్రసంగాన్ని 'సింహం ఎప్పుడూ వినోదం కోసం బయటకు రాదు.. వేటాడేందుకు బయటకు వస్తుంది' అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. టీవీకే కేవలం రాజకీయాల కోసం కాదని.. ప్రజల కోసం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని విజయ్ సందేశమిచ్చారు.

## సంపాదకీయం

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.


# పుతిన్‌తో జై శంకర్ భేటీ..

### వాణిజ్య ఒప్పందాలపై ప్రకటన వచ్చేనా..!



**న్యూఢిల్లీ:**ప్రజా స్వేచ్ఛ
అమెరికా సుంకాలు, ఆంక్షల వేళ రష్యాతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై భారత్ దృష్టి సారించింది. ఈమధ్యే జాతీయ భద్రతా సలహాదారు అజిద్ ధోవల్ ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో భేటీ అయ్యారు. వీరిద్దరి సమావేశం జరిగిన రెండు వారాలలోపే విదేశాంగ శాఖమంత్రి జై శంకర్ రష్యాకు వెళ్లి.. పుతిన్‌ను కలిశారు.గురువారం ఉదయం ఆ దేశ విదేశాంగ శాఖమంత్రి సెర్గే లవ్రోవ్‌తో సమావేశమైన ఆయన సాయంత్రం మాస్కోలో అధ్యక్షుడితో భేటీ అయ్యారు. చమురు కొనుగోలు ఒప్పందంపై ప్రధానంగా ఇరువురు చర్చించారని సమాచారం. అయితే.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వరల్డ్ లోనే గొప్పగా సుస్థిరంగా కొనసాగిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇరువురి భేటీపై ప్రాధాన్యం సంతరించుకుంది. ఏయే అంశాలపై చర్చించారు? అనేది తెలియాల్సి ఉంది.రష్యా పర్యటనలో జై శంకర్ వరుస భేటీలతో బిజీగా ఉన్నారు. మొదట ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గేతో సమావేశమైన ఆయన ఇరుదేశాల మధ్య ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేశారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత వరల్డ్‌లో అత్యంత వేగంగా, సుస్థిరంగా ఏర్పడిన అనుబంధం భారత్, రష్యాలది. ఉమ్మడి లక్ష్యాలతో దేశాలు ముందుకు రావడం, అధినేతలు మాట్లాడుకోవడం.. బలమైన సెంటిమెంట్ వంటికి ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంలో కీలకం అవుతాయి అని జై శంకర్ వెల్లడించారు.సెర్గీతో భేటీ సమగ్రంగా, సంతృప్తికరంగా సాగిందంటూ జై శంకర్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, ఎరువులు, ఆరోగ్యం, రక్షణ..వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించాం. అంతేకాదు ఇరువురం ఉక్రెయిన్, యూరప్, ఇరాన్, పశ్చిమ ఆసియా, అఫ్గనిస్థాన్‌తో పాటు భారత ఉపఖండం గురించి కూడా ఇద్దరం అభిప్రాయాలు పంచుకున్నాం. అంతేకాదు మా భేటీలో ఐక్యారాజ్య సమితి, జీ20, స్కో బ్రిక్స్.. వేదికలపై పరస్పర సహకారంపై కూడా ప్రస్తావన వచ్చింది. ఈ ఏడాది చివర్లో జరుగబోయే వార్షిక సమావేశంలో మంచి నిర్ణయాలు తీసుకొనేందుకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడింది అని మంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.


# భర్తపై ఆధారపడనని భార్య చెప్పొద్దు



**న్యూఢిల్లీ:** ప్రజా స్వేచ్ఛ .
పెళ్లి అంటే ఒక్కటిగా కలిసి జీవించడం అని, ఒకరిమీద ఒకరు ఆధారపడకుండా.. వ్యక్తిగతంగా జీవించడం కాదు అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. వేర్వేరుగా జీవిస్తున్న భార్యాభర్తల కేసులో ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పెళ్లి చేసుకున్న జంట.. భాగస్వామి మీద ఆధారపడకుండా, వ్యక్తిగతంగా ఉంటానని చెప్పడం సరికాదు అని కోర్టు తెలిపింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా జీవించాలనుకుంటే, అప్పుడు వాళ్లు వైవాహిక బంధంలోకి వెళ్లకూడదని సుప్రీం ధర్మాసనం తెలిపింది.జస్టిస్ బీవీ నాగరత్న, ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వివాహ బంధం కొనసాగుతున్న సమయంలోనే.. వ్యక్తిగతంగా జీవిస్తామని.. భార్య కానీ, భర్త కానీ చెప్పడం కుదరదు అని కోర్టు చెప్పింది. ఈ విషయంలో కోర్టు చాలా స్పష్టంగా ఉందని, పెళ్లి అంటే కలిసి జీవించడం అని ధర్మాసనం అభిప్రాయపడింది. పెళ్లి అంటే ఇద్దరు వ్యక్తులు, రెండు ఆత్మలు ఏకం కావడం అని, మీరెలా వ్యక్తిగతంగా ఉండగలరని కోర్టు ప్రశ్నించింది. పెళ్లి చేసుకున్న జంట.. వ్యక్తిగతంగా జీవిస్తానని చెప్పడం అసాధ్యమని కోర్టు పేర్కొన్నది. ఒకవేళ ఆ జంట ఒక్కటైతే, మేం సంతోషంగా ఉంటామని, ఎందుకంటే వాళ్ల పిల్లలు ఇంకా చిన్నవయసులోనే ఉన్నారని కోర్టు చెప్పింది. గూడు చెదిరిన ఇంట్లో ఎలా ఆ పిల్లలు ఉంటారని, దీంట్లో వాళ్ల తప్పు ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఇద్దరూ తమ మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి భార్యాభర్తల మధ్య ఏదో ఒక రకమైన వివాదం ఉంటుందని కోర్టు అభిప్రాయపడింది. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. భర్త సింగపూర్‌లో ఉంటున్నాడు. ఆ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సింగపూర్ వెళ్లేందుకు భార్య ఇష్టపడం లేదు. సింగపూర్‌లో తన భర్త ప్రవర్తన సరిగా లేదని ఆమె కోర్టుకు చెప్పింది. ఆ సమయంలో కోర్టు ఆమెను కొన్ని ప్రశ్నలు వేసింది. పిల్లల పేరిట కొంత అమౌంట్ డిపాజిట్ చేయాలని భర్తకు కోర్టు సూచన చేయగా, అయితే తాను ఎవరిపై ఆధారపడడానికి ఇష్టంగా లేనట్లు భార్య చెప్పింది. ఆ సమయంలో జస్టిస్ నాగరత్న స్పందిస్తూ మీరలా మాట్లాడకూడదని, ఒకసారి పెళ్లి అయితే, మీరు భావోద్వేగంగా, మరే రీతిలో అయినా భర్తపై ఆధారపడుతారని, ఆర్థికంగా కాకపోవచ్చు అని అన్నారు. నేను ఎవరి మీద ఆధారపడను అని చెప్పవద్దు అని, అలాంటప్పుడు ఎందుకు పెళ్లి చేసుకున్నారని జస్టిస్ నాగరత్న అడిగారు. నేను పాత కాలం మనిషినే కావొచ్చు, కానీ భర్తపై ఆధారపడను అని ఏ భార్య కూడా చెప్పవద్దు అని అన్నారు. మీరంతా చదువుకున్నవాళ్లు, సమస్యను మీరే పరిష్కరించుకోవాలని జస్టిస్ తెలిపారు.

# రైళ్ల టాయిలెట్స్‌లో నీళ్లు రావట్లేదు..

## ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు



**న్యూఢిల్లీ:**ప్రజా స్వేచ్ఛ
భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలు ఇటీవలే కాలంలో సర్వసాధారణమైపోయాయి. రైళ్లలో అందించే ఫుడ్ నాణ్యతకు మొదలు, టాయిలెట్స్‌లో నీళ్ల కొరత వరకూ ఏటా పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే, రైళ్లలోని టాయిలెట్స్ వాష్ బేసిన్ లలో నీళ్లు రావట్లేదని 2022-23లో ఏకంగా లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. అందులో దాదాపు 34 శాతం కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది.సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో 2022-23 ఏడాదిలోనే రైళ్లలోని టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లు లేవట్లేదంటూ దాదాపు 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. అందులో 33,937 కేసులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంట్‌కు బుధవారం అందించింది.

# తెలుగుగంగ కాలువ మ్యాప్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**చిట్టమూరు.-**ప్రజా స్వేచ్ఛ
చిట్టమూరు మండలంలోని తెలుగు గంగ 7 వ బ్రాంచ్ కాలువకు సంబంధించిన మేజర్ కాలువను జిల్లా కలెక్టర్ గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కెనాల్ కింద ఆయకట్టు 5500 ఎకరాలు కలదని ఈ కెనాల్ కు సంబంధించిన భూసేకరణ కు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

# మైక్రోసాఫ్ట్‌లో ఇజ్రాయెల్ అలజడి..

## 18 మంది ఉద్యోగులు అరెస్ట్




**న్యూఢిల్లీ:**ప్రజా స్వేచ్ఛ
హమాస్ అంతమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ సైన్యం మారణహోమం సృష్టిస్తోంది. వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే, ఈ దాడులు టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు ఇబ్బందికరంగా మారాయి. గాజాలో ఇజ్రాయెల్ సైన్యం పాల్పడుతున్న దారుణాలపై అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు ఇటీవలే నిరసనకు దిగారు. కంపెనీ రూపొందించిన టెక్నాలజీని ఉపయోగించి ఇజ్రాయెల్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు. తక్షణమే ఇజ్రాయెల్ సైన్యంతో ఉన్న సాంకేతిక సంబంధాలకు ముగింపు పలకాలని మైక్రోసాఫ్ట్‌ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళనలతో అప్రమత్తమైన సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దాదాపు 18 మంది మైక్రోసాఫ్ట్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో కార్యకలాపాలు నిర్వహించడానికి, పాలస్తీనియన్లపై నిఘా కోసం తమ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించడాన్ని నిరసిస్తూ మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. వాషింగ్టన్‌లోని రెడ్‌మండ్‌లోని కంపెనీ తూర్పు క్యాంపస్‌ను ఉద్యోగులు చుట్టుముట్టి నిరసన తెలిపారు. సంస్థ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న రెడ్‌మండ్ పోలీసులు ఆగస్టు 20న మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో ఆందోళన చేస్తున్న 18 మందిని అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో మైక్రోసాఫ్ట్ ప్రస్తుత, మాజీ ఉద్యోగులు ఉన్నట్లు తెలిసింది.

# వనపర్తికి గర్వకారణం

-సతీష్ యాదవ్‌కు డాక్టరేట్ సన్మానాలు




**వనపర్తి,:ప్రజా స్వేచ్ఛ**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతున్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్‌కు డాక్టరేట్ బిరుదు లభించడం వనపర్తికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో ఆయన నివాసంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ తరఫున శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ జి.టి.శ్యామ్, జిల్లా అధ్యక్షుడు సి.విశ్వం బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల ఆంజనేయులు, జిల్లా జనరల్ సెక్రటరీ గొర్ల శైలన్ కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా, పలు సంఘాల నాయకులు, మిత్రులు, ఆప్తులు కూడా విడివిడిగా సతీష్ యాదవ్‌ను సన్మానం చేశారు. ఆయన ఎన్నో సంవత్సరాలుగా స్వప్రయోజనాల కోసం కాకుండా ప్రజాసేవ చేస్తూ వచ్చినందుకు ఈ గౌరవం ఒక కలికితురాయని, ప్రజల కోసం చేస్తున్న కష్టానికి ఇది ఒక చిన్న కానుక అని ఎస్ఎల్ఎన్. రమేష్, బి సి నాయకురాలు మధులత దంపతులు పేర్కొన్నారు.భవిష్యత్తులో సతీష్ యాదవ్ మరిన్ని మెట్లు ఎక్కి సమాజ సేవలో మరింత బలాన్ని అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సెప్టెంబర్ 8, 13 తేదీలలో నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు..

-సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు..
-రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరు..
-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

**పటాన్ చేరు :ప్రజా స్వేచ్ఛ**
సెప్టెంబర్ 8, 13 తేదీలలో పటాన్చెరు నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పటాన్చెరు పట్టణం వేదికగా నిలువబోతోందని ఆయన తెలిపారు గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని మండల విద్యా అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పటాన్చెరువు కేంద్రంగా నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను గౌరవిస్తూ గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ పాఠశాలల, సెప్టెంబర్ 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా గురు పూజోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ఉద్యమ ఉపాధ్యాయుని ఎంపిక చేసి సన్మానించబోతున్నట్లు తెలిపారు. సమాజ గతిని నిర్ణయించడంలో గురువుల పాత్ర మరువలేనిదని అన్నారు. నవ సమాజ రూపకల్పనలో గురువులు మరింత కీలక పాత్ర పోషించాలని అన్నారు.

**సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు**
సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో పాటు. ప్రతి మండలానికి క్రీడల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరును ఎంపిక చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి కి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు,. ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబం కి ఆర్థిక సహాయం

-నిరుపేద మాసమ్మ మృతికి ఆర్థిక సహాయం.
-తూడి మేఘరెడ్డి ఎమ్మెల్యే



**పెద్దమందడి. :ప్రజా స్వేచ్ఛ**
పెద్దమందడి గ్రామంలోని, నిరుపేద కుటుంబానికి చెందిన మాసమ్మ ఈ రోజు ఉదయం 11:52 గంటలకు అనారోగ్యంతో మరణించడం జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, మాసమ్మ అంత్య క్రియల కోసమని రూ,5000/- లను కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టైలర్ రవి, టిఎంఆర్ నాయకులు ఎస్. రాఘవేందర్, గట్టు రాజశేఖర్, ఎస్.కృష్ణ, జి.ఆంజనేయులు, చిన్న మన్యం, కె.శ్రీనివాసులు, ఎస్.శివ కుమార్, మరియు కాంగ్రెస్నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఆర్థిక సహాయం అందుకున్న మృతుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఆలోచనలకు నిర్మాణ వాస్తవికత ఎలా?

ఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

**:ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
డిజైన్ భావనలు ఆలోచనల నుంచి నిర్మాణ వాస్తవికతగా ఎలా రూపాంతరం చెందుతాయో గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సికింద్రాబాదులోని ప్రముఖ ఆర్కిటెక్ట్ ఒకరి నివాసాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మూడో సెమిస్టర్ విద్యార్థులు ఇటీవల సందర్శించి ఒక ప్రత్యేకమైన అనుభవపూర్వక అభ్యాసాన్ని నిర్వహించారు ప్రత్యక్ష కేస్ స్టడీగా పనిచేసిన ఈ సందర్శనలో వాతావరణ-స్పందనాత్మక రూపకల్పన, సమర్థవంతమైన ప్రాదేశిక ప్రణాళిక, నిర్మాణ సామగ్రిని వినూత్నంగా వినియోగించిన తీరు, నిర్మాణ వివరాల యొక్క సూక్ష్మ నైపుణ్యాలతో పాటు నిర్మాణ సాధనలోని కీలకమైన అంశాలను విద్యార్థులు నిశితంగా పరిశీలించి, అర్థం చేసుకున్నారు. ఆలోచనాత్మకంగా రూపొందించిన ప్రదేశాలలో కలియ తిరగడం, వాస్తుశిల్పితో




ముఖాముఖి మాట్లాడటం వల్ల డిజైన్ భావనలు నిర్మాణ వాస్తవికతగా ఎలా రూపాంతరం చెందుతాయో విద్యార్థులు స్వయంగా తెలుసుకున్నారు తమ పరిశీలనలను విద్యార్థులు స్కెచ్ పుస్తకాలలో నమోదు చేసి, తరగతి గది నుంచి సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆన్-సైట్ విశ్లేషణలోకి అనువదించారు. ఈ లీనమయ్యే అనుభవం విద్యార్థుల సాంకేతిక అవగాహనను మరింతగా పెంచడమే కాకుండా, నిర్మాణ సాధనను రూపొందించే సృజనాత్మక, సందర్భోచిత కోణాలను అభినందించేలా వారిని ప్రేరేపించింది ఆలోచనల పరస్పర మార్పిడితో సాగిన ఈ సందర్శలో విద్యార్థులు తమ అవగాహనను మరింత పెంపొందించుకోవడంతో పాటు, వాస్తుశిల్పాన్ని ప్రత్యక్షంగా చూసినప్పుడు మరింత బాగా నేర్చుకోవచ్చునే వాస్తవాన్ని మరోమారు రుజువు చేశారు.

# శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు వృద్ధాశ్రమంలో జాతీయ వృద్ధుల దినోత్సవం




**:ప్రజా స్వేచ్ఛ అల్మాస్గూడ**
అల్మాస్ గూడ లోని శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు చైర్మన్ జయపాల్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి అంజనా వైస్ ప్రిన్సిపల్,నరేష్ సమన్వయకర్తలు మరియు ఉపాధ్యాయులు సిబ్బంది కలిసి జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాలాపూర్ లోని పి పి రిటైర్మెంట్ హోమ్స్ ను సందర్శించి వృద్ధులతో కలిసి వారితో కేక్ కట్ చేయించి మమేకమై పండ్లు పంపిణీ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు

# నిజాంపేట్ శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవం

నిజాంపేట్, :ప్రజా స్వేచ్ఛ
14వ డివిజన్ గోకరాజు రంగారాజు కాలేజీ రోడ్డులోని శ్రీ పాత పెద్దమ్మ దేవాలయం పునః ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన కోలన్ చంద్రశేఖర్ రెడ్డి సహా మాజీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా
-యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా
-కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్, :ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని దర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ



ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



:ప్రజా స్వేచ్ఛ
శేరిలింగంపల్లి ప్రతినిధి
మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ లో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి సి,సి రోడ్ల నిర్మాణం పనులను స్థానిక నాయకులు, కాలని వాసులతో కలిసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ .ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి సి,సి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులు, కాలని వారితో కలిసి పరిశీలించడం జరిగినదని,సాయి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు తెలిపారు, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు, ప్రజలకు స్వచ్ఛమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ను కలిపిస్తామన్నారు, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ , సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శరత్ రెడ్డి, సాయి నగర్ కాలని వాసులు, దామోదర్ రెడ్డి, కరిముల్లా, శ్రీకాంత్ చౌదరి, లక్ష్మీ నారాయణ, ప్రకాష్ రెడ్డి,వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమడూర్ గ్రామ గొల్ల కురుమల గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షునిగా సోమయ్య



:ప్రజా స్వేచ్ఛ జనగాం ప్రతినిధి
దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామ గొల్ల కురుమల గొఱ్ఱెల కాపరుల సొసైటీ అధ్యక్షునిగా వర్రె సోమయ్య ఎన్నికయ్యారు. సోమవారం ఆ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వర్రే సోమయ్య ఉపాధ్యక్షులుగా కర్రే మల్లేష్, కార్యదర్శిగా బండారి రాములు డైరెక్టర్స్ గా జుంకాల వీరేష్,సొప్పరి కుమార్ మడిపల్లి రమేష్,కర్రే వీరస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘము ఎన్నికలు గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు కర్రే గట్టయ్య,దేవర యాదయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని అభినందించారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి.

-స్థానిక ఎస్ ఐ యుగేందర్ గౌడ్



ప్రజా స్వేచ్ఛ లిగొండ (ప్రతినిధి)
ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు. ఈద్ ములాబ్ నబీ. హిందువులు ముస్లింలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సోదర భావంతో జరుపుకోవాలని వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ కోరారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధువారం నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు,వినాయక చవితి ఉత్సవాలను మరియు ముస్లింలు ఈద్ ములాబ్ నబీ. ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోని ఆదర్శంగా ఉండాలని సూచించారు. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ముస్లిం సోదరులు పోలీసుల చెప్పిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం కార్యక్రమం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టుకోవద్దని సూచించారు .ఎలాంటి గొడవలకు తావులే కుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసులు నిరంతరం గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యుట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందరు కలిసిమెలిసి పండుగ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు


## వలిగొండలో వైభవంగా మద్దెలమ్మతల్లికి బోనాలు



:ప్రజా స్వేచ్ఛ వలిగొండ (ప్రతినిధి)
ఆషాడ మాసం ఆఖరి గురువారం పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వారి కులదైవం శ్రీ మద్దెలమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించుకున్నారు ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో నిర్వహించే ఈ బోనాలలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఉద్దేశంతో మీ బిడ్డలం బోనమెత్తినం మమ్ము సల్లంగా చూడు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు ఆషాడ మాసం అంటేనే వర్షాకాలం అంటువ్యాధులకు ఆలవాలమైన మాసం కలరా ప్లేగు మసూచి క్షయతట్టు పొంగు అమ్మవారు వంటి వంటివ్యాధుల బారిన పడకుండా గ్రామదేవతలు గ్రామాలను చల్లగా చూసేందుకే అనాదిగా బోనాలు సమర్పించుకుంటున్నారు ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి ఎంతో నియమనిష్టలతో అమ్మవారికి పరమాన్నం వండి బెల్లం శాకంతో బోనాన్ని తయారుచేసి మహిళలు బోనాలు ఎత్తుకొని పట్టణ పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళతో శివసత్తుల పూనకాలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని మహిళలు బోనాలను సమర్పించారు ఈ వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఐటిపాముల రవీంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు రాపోలు శ్రీనివాస్ గంజి వెంకటేశం మిర్యాల భాస్కర్ ఐటిపాముల ప్రభాకర్ మిర్యాల వెంకటేశం వంగరి రమేష్ ఎలగందుల లెనిన్ జగన్మోహన్ దొంత శ్యాంసుందర్ కుమార్ అరుణ్ పద్మశాలి కుల పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

సహచర ఉద్యమకారులతో కలిసి సన్మానం



:ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి
మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు శేరిలింగంపల్లి యువ నేత, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సహచర తెలంగాణ విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, విద్యార్థి సంఘం నేతలతో పాటు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ బాటలో ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్ పై అలుపెరగని పోరాటం చేస్తున్నారు అని గెల్లు శ్రీనివాస్ ను రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని బలమైన పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు అని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ నాయకులు కార్తీక్ రాజు విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ కా అడ్డా షాప్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



:ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి
శేరిలింగంపల్లి డివిజన్ లోగల డిఎల్ఎఫ్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "చాయ్ కా అడ్డా" ను రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కార్పొరేటర్ ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కైలాస సంగమేష్ గుప్త, శ్రీనివాస్ గుప్త, ప్రవీణ గుప్త, నటరాజ్, సాగర్, ఆనంద్, వెంకటేష్, రాహుల్, యశ్వంత్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ హాపిజ్ పేట్ లో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..



:ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి
గురువారం రోజు ఓల్డ్ హాఫీజ్ పేట్ గ్రామము లోని శివాలయంలో నిమ్మల లక్ష్మి నరహరి పటేల్ దంపతుల చేతులమీదుగా శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణం మహోత్సవం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆలయం లో వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మనీకిరణ్,వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజారాం,అభిలాష్,సాయి తదితరులతో భక్త మహాశయులు,పాల్గొన్నారు.

## ఈనెల 25న ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగే బీసీల సత్యాగ్రహదీక్షను విజయవంతం చేయాలి..

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్..



:ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి
ఈ నెల 25న జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగే బీసీ సత్యాగ్రహ దీక్ష సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపడుతున్న బీసీల సత్యాగ్రహ దీక్షను వెనుకబడిన తరగతుల ప్రజలు హాజరై మన హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. బీసీలంతా ఐక్యమని ఒక్క గళమై గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని అన్నారు. కావున ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని అన్నారు కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొంతిపోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సర్వీస్ యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం రాజేష్, రజక సంఘం కిషోర్, ముదిరాజ్ సంఘం రాజు, మరియు బిసి నాయకులు పాల్గొన్నారు.

## హత్య స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



వనపర్తి,:ప్రజా స్వేచ్ఛ
వనపర్తి జిల్లా పానుగల్ మండల కేంద్రంలో జరిగిన హత్య ఘటన స్థలాన్ని గురువారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పరిశీలించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు, ఆధారాలను పరిశీలించి, త్వరితగతిన నేరస్థులను పట్టుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, పానుగల్ ఎస్సై శ్రీనివాసులు, పోలీసులు పాల్గొన్నారు.

## సంజయ్ బేకరీ స్వీట్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



:ప్రజా స్వేచ్ఛ
వలిగొండ (ప్రతినిధి)
వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా లింగరాజుపల్లి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సంజయ్ స్వీట్స్ బేకరీ షాపును గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మండల ప్రజలకు బేకరీ స్వీట్స్ సరసమైన ధరలకు అందుబాటులో ఉంటుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సంజయ్ బేకరీ స్వీట్స్ షాప్ యజమాని సంజయ్ ప్రియా దంపతులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## జీఎస్టీలో ఇకపై రెండు స్లాబులే..

### కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం




వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం అంగీకరించింది. 12, 28 శాతం శ్లాబులు తొలగించి 5, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ మేరకు మంత్రుల బృందం ఆమోదం తెలిపింది.జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల మంత్రులతో కూడిన బృందం తాజాగా ఆమోదం తెలిపింది. అల్ట్రా లగ్జరీ, సిన్ గూడ్స్ (సిగరెట్లు వంటివి)పై 40 శాతం పన్ను విధించడం కూడా కేంద్ర ప్రతిపాదనలో ఉందని యూపీ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నట్లు తెలిసింది.ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపుండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.

## రూ.799 ప్లాన్ కొనసాగుతుంది.. క్లారిటీ ఇచ్చిన జియో..!

రిలయన్స్ జియో రూ.799 రీఛార్జి ప్లాన్ని రద్దు చేసినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. ఆ ప్లాన్ కొనసాగుతూనే ఉంటుందని, యూజర్లు ఎప్పటిలాగే రీఛార్జి చేసుకోవచ్చని స్పష్టతనిచ్చింది. జియో వెబ్‌సైట్, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లలో ఈ ప్లాన్ అందుబాటులో ఉందని కంపెనీ వివరించింది. యూజర్ల అవసరాలకు అనుగుణంగా, అందుబాటు ధరలో రీచార్జ్ ప్లాన్స్‌ను అందించేందుకు కట్టుబడి ఉన్నామని జియో పేర్కొంది. రూ.799 ప్లాన్ ద్వారా 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1.5జీబీ డేటా, అపరిమిత కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయని కంపెనీ చెప్పింది. రిలయన్స్ జియో ప్రస్తుతం మార్కెట్ లిస్టింగ్‌కు సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వినియోగదారుల నుంచి వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవడానికి అవసరం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో తక్కువ ధరలో అందించే రూ.249, రూ.799 తొలగించినట్లుగా వార్తలు వచ్చాయి. ఎయిర్ టెల్ సైతం రూ.249 ప్లాన్‌ను తొలగించింది.




## పసిడి ప్రియులకు శుభవార్త..

### ముచ్చటగా మూడో రోజు తగ్గిన బంగారం ధర.. తులం ఎంతంటే?

బంగారం కొనాలనుకుంటున్న వారికి గుడ్ న్యూస్. వరుసగా మూడో రోజు కూడా బులియన్ మార్కెట్లో బంగారం ధర భారీగా తగ్గుతోంది. బంగారం ధర తగ్గే వరకు వేచి చూస్తున్న పసిడి ప్రియులకు ఇది మంచి సమయంగా చెప్పవచ్చు. ఫెడరల్ రిజర్వ్ ముఖ్యమైన సమావేశం, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాలను పెట్టుబడిదారులు గమనిస్తున్నారు. అందుకే ఈ సమయంలో స్టాక్ మార్కెట్, కమోడిటీ మార్కెట్‌లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఇది బులియన్ మార్కెట్‌ను అంటే బంగారం, వెండి వ్యాపారాన్ని కూడా ప్రభావితం చేసింది. గురువారం కూడా బంగారం, వెండి ధరలలో స్వల్ప తగ్గుదల కనిపించింది. ధరల తగ్గుదల కారణంగా గోల్డ్, సిల్వర్ మునుపటి కంటే కొంచెం చౌకగా మారాయి. ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర



రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో కిలో వెండి ధర రూ. 1,24,900లకు చేరుకుంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,140ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,790 గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,140లు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర రూ.91,790 గా ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,00,140 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,790 లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,01,180, 22 క్యారెట్ల ధర రూ.92,750 లుగా ఉంది.

వెండి ధర విషయానికి వస్తే.. పసిడితో పాటుగానే వెండి ధర కూడా తగ్గుముఖం పట్టింది. వెండి గ్రాము ధర రూ.124.90లు ఉండగా, కిలో వెండి ధర రూ. 1,24,900లు ధర పలుకుతోంది.

## ఆసియా కప్ కోసం.. ఫవరేట్ జట్టును ప్రకటించిన సునీల్ గవాస్కర్..!

### హిట్టర్లకు దక్కని ఛాన్స్..!

భారత మాజీ దిగ్గజ బ్యాట్స్‌మెన్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్ ఆసియా కప్–2025 కోసం తనకు ఇష్టమైన 11 మంది సభ్యులతో జట్టును ప్రకటించాడు. ఆయన జట్టులో పలువురి ఆటగాళ్ల పేర్లు మాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. హిట్టర్లకు చోటు కల్పించలేదు. గవాస్కర్ టీమ్ క్రికెట్ అభిమానులతో పాటు పండితులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. గవాస్కర్ ప్లేయింగ్–11లో అనుభవం, కొత్తవారికి పెద్దపీట వేశారు. టాప్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే బ్యాట్స్‌మెన్ ఉన్నప్పటికీ.. బౌలింగ్ లైనప్‌లో వైవిధ్యం కనిపించింది. సంజు శాంసన్‌కు గవార్కర్ ప్లేయింగ్–11లో ఓపెనింగ్ నుంచి తప్పించి.. ఆ బాధ్యతలను అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు. తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడు, నాలుగు స్థానాల్లో బ్యాటింగ్ బాధ్యతలను అప్పగించారు.అయితే, గవాస్కర్ ఐదోస్థానంలో శాంసన్‌కు వికెట్ కీపర్‌గా బాధ్యతలు



అప్పగించి అందరికీ షాక్ ఇచ్చారు. జితేష్ శర్మను గవాస్కర్ జట్టులో చోటివ్వలేదు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లను ఆల్ రౌండర్ల కేటగిరిలో ఎంపిక చేశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే జట్టులో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లకు ఛాన్స్ ఇచ్చారు. ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు, స్పిన్ బాధ్యతలను కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అప్పగించారు. గవాస్కర్ జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు స్పిన్నర్లతో సమతూకంగా ఉంది. దాంతో పాటు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ సైతం పార్ట్‌టైమ్ స్పిన్ బౌలింగ్ చేయగల నైపుణ్యం ఉంది.

అయితే, గవాస్కర్ తన జట్టులో నలుగురు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. శివం దుబే, జితేష్ శర్మ, హర్షిత్ రాణా, రింకు సింగ్ వంటి ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. జట్టులో సీనియర్, యువ ఆటగాళ్లకు సమతూకంతో జట్టును ఎంపిక చేసేందుకు గవాస్కర్ ప్రయత్నించారు.

**గవాస్కర్ 11 మంది సభ్యుల జట్టు ఇదే..**

అభిషేక్ శర్మ
శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్)
తిలక్ వర్మ
సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్)
సంజు శాంసన్ (వికెట్ కీపర్)
హార్దిక్ పాండ్యా
అక్షర్ పటేల్
అర్ష్‌దీప్ సింగ్
జస్‌ప్రీత్ బుమ్రా
వరుణ్ చక్రవర్తి
కుల్దీప్ యాదవ్

## ముంబయి జట్టుకు షాక్.. కెప్టెన్సీకి అజింక్య రహానే గుడ్ బై..!

సుదీర్ఘమైన దేశవాళీ క్రికెట్ సీజన్ ప్రారంభానికి ముందు ముంబయి క్రికెట్ జట్టుతో పాటు అభిమానులకు షాక్ తగిలింది. సీనియర్ బ్యాట్స్‌మెన్ అజింక్య రహానే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. జట్టు కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇదే సమయం మంచి సమయమని పేర్కొన్నాడు. ముంబయి జట్టుకు నాయకత్వం వహించడం, టోర్నమెంట్ గెలువడం తనకు చాలా గౌరవమని పేర్కొన్నాడు. ఇప్పుడు కొత్త దేశవాళి సీజన్ ప్రారంభం కానుందని.. కొత్త బాధ్యతల కోసం.. కొత్త కెప్టెన్సీని సిద్ధం చేయడం అవసరమని తాను భావిస్తున్నానని.. ఈ మేరకు కెప్టెన్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను బ్యాట్స్‌మెన్‌గా పూర్తిగా కట్టుబడి ఉంటానని.. తాజా ట్రోఫీని గెలిచే లక్ష్యంతో మంబయి తరఫున ఆడటాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు.రహానే కెప్టెన్సీలో ముంబయి దేశీయ క్రికెట్‌లో స్థిరత్వం సాధించడంతో పాటు విజేతగా



నిలిచింది. రహానే నాయకత్వంలో ముంబయి 2023–24 సీజన్‌లో రంజీ ట్రోఫీని గెలిచింది. 2024–25లో ఇరానీ కప్, 2022–23లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ విజయాలు రహానే కెప్టెన్సీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. 201 ఫస్ట్–క్లాస్ మ్యాచుల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన రహానే.. కెప్టెన్సీని వదులుకున్నా తాను మాత్రం రిటైర్డ్ కావడం లేదని స్పష్టం చేశాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్‌మన్‌గా ఆడుతూనే ఉంటానని చెప్పుకొచ్చారు. బ్యాట్స్‌మన్ పాత్రలో పూర్తి ఉత్సాహంతో, నిబద్ధతతో ఆడుతానని రహానే చెప్పాడు.ముంబయి జట్టులో ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరందరికీ నాయతక్వ లక్షణాలు ఉన్నాయి. రహానే నిర్ణయంతో రాబోయే కాలంలో జట్టుకు కొత్తగా దిశా నిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా కెప్టెన్సీ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందున్నాడు. రహానే చివరిసారిగా ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేశాడు. ముంబయి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే నిర్ణయంతో.. రాబోయే సీజన్‌లో కేకేఆర్ అతన్ని కెప్టెన్‌గా కొనసాగిస్తుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ 15 నుంచి కొత్త రంజీ సీజన్ మొదలు కానున్నది. ముంబయి జట్టు తన తొలి మ్యాచ్‌ను జమ్మూ కశ్మీర్‌తో ఆడనున్నది.

# స్పోర్ట్స్

## బీసీసీఐ కీలక నిర్ణయం.. !

### చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడిగింపు..!



భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించినట్లు సమాచారం. ఆయన పదవీకాలాన్ని 2026 జూన్ వరకు పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. అయితే, అగార్కర్ నేతృత్వంలో భారత్ జట్టు వరుసగా 2024 టీ20 ప్రపంచకప్, 2025 చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రతిష్టాత్మక టైటిల్స్‌ను సాధించింది. దాంతో సెలక్షన్ కమిటీపై బీసీసీఐ పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ.. అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌ను పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. 'అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, జట్టులో విజయవంతమైన మార్పులు తీసుకురావడంలో సఫలమైంది. అగార్కర్ తన పదవీకాలంలో భారత జట్టును ఒక్కటి కాదు.. రెండు ప్రతిష్ఠాత్మక టైటిళ్లను గెలిపించడమే కాకుండా, టెస్టులు, టీ20 జట్లలో మార్పులను ప్రవేశపెట్టాడు' అని ఓ బీసీసీఐ అధికారి పేర్కొన్నారు. దాంతో ఈ నిర్ణయం, అగార్కర్ తన కాంట్రాక్ట్ పొడిగింపును కొన్ని నెలల క్రితమే అంగీకరించడంతో మరింత స్పష్టమైంది.ప్రస్తుత సెలక్షన్ ప్యానెల్‌లో ఎస్ఎస్ దాస్, సుబ్రతో బెనర్జీ, అజయ్ రాత్రా, ఎస్ శరత్ సభ్యులుగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో కమిటీలో మార్పులను చేసే అవకాశం ఉందని సమాచారం. శరత్ స్థానాన్ని భర్తీ చేసే అవకాశం ఉందని.. దాస్, బెనర్జీ స్థానాల విషయంలో సమీక్షించనున్నట్లు తెలుస్తున్నది. సమావేశం తర్వాత బోర్డు సెలక్షన్ కమిటీ సభ్యుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలుస్తున్నది. సీనియర్ మహిళా, జూనియర్ పురుషుల సెలక్షన్ కమిటీల్లోనూ మార్పులు చేయనున్నట్లు తెలుస్తున్నది. నీతు డేవిడ్, ఆరతి వైద్య, మిథు ముఖర్జీలతో కూడిన మహిళా ప్యానెల్ ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం. ఐదేళ్లు గరిష్ట పదవీకాలం. రాబోయే వారాల్లో కొత్త సభ్యుల కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నది. ఇ దిలా ఉండగా.. ఆటగాళ్ల పనిభారం నిర్వహణ విషయంలో, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో సెలక్షన్ కమిటీ అనుసరిస్తున్న విధానంపై అగార్కర్ మాట్లాడారు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళనలను ప్రస్తావిస్తూ.. అధికారిక పనిభారం ప్రణాళిక లేదని, అయితే జట్టు నిర్వహణ, వైద్య సిబ్బంది మధ్య సమన్వయం ఉంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 'సహజంగానే, ఇంగ్లండ్ సిరీస్ తర్వాత కూడా విరామం దొరికింది. జట్టు నిర్వహణ, ఫిజియోలు, సంబంధిత వ్యక్తులు ఎల్లప్పుడూ సంప్రదింపులు జరుపుతున్నారు.



# చిరుత హీరోయిన్ నేహాశర్మ నయా యాంగిల్..

## ఇక డైరెక్టర్‌గా..

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ . ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. నేహా శర్మ పోస్ట్ చేసే గ్లామరస్ ఫొటోలు నెట్టింట ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తుంటాయి.కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ లీడింగ్ ఓటీటీ ప్లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.



# పాలరాతి శిల్పంలా హన్సిక..!

## మేకప్ లేకుండానే మెంటలెక్కిచ్చిందిగా..!

హీరోయిన్ ఓ పాలరాతి శిల్పం.. చూస్తేనే ప్రేమలో పడిపోతారు. ఇంతకూ ఆమె మరెవరో కాదు కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ హన్సిక మోత్వానీ. ఈ ముద్దుగుమ్మ తెలుగులో దేశముదురు సినిమాతో హీరోయిన్ గ పరిచయం అయిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ హీరోగా.. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన దేశముదురు సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా చేస్తున్న సమయంలో హన్సిక వయసు కేవలం 15ఏళ్లు మాత్రమే.. అంతకు ముందు హన్సిక చైల్డ్ ఆర్టిస్ట్ గా పలు సినిమాల్లో నటించింది. దేశముదురు సినిమా తర్వాత కంత్రి,బిల్లా, మస్కా, కందిరీగ, పవర్, తెనాలి రామకృష్ణ బిఏ.బిఎల్, మై నేమ్ ఈజ్ శృతి సినిమాల్లో నటించింది. ప్రస్తుతం ఈ చిన్నది తెలుగులో సినిమాలు తగ్గించింది.ఎక్కువగా తమిళ్ హిందీ బాషల పైనే ఫోకస్ చేస్తుంది. కాగా హన్సిక మోత్వానీ వివాహం 2022 డిసెంబర్ 4న వ్యాపారవేత్త సొహైల్ కతూరియాతో రాజస్థాన్ జైపూర్‌లో వివాహం జరిగింది. సొహైల్ కు ఇది రెండో పెళ్లి కావడం విశేషం. ఇక సోషల్ మీడియాలో హన్సిక చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో కొన్ని ఫోటోలు పంచుకుంది. ఈ ఫోటోలు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. కుర్రకారు ఈ పిక్స్ కు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మళ్లీ సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వండి మేడం.. హీరోయిన్ ను ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్ గా తన క్రేజీ ఫొటోలతో ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ చిన్నదాని ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# చీరలో సెగలు పుట్టిస్తున్న క్రేజీ బ్యూటీ ప్రియాంక జవాల్కర్

టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలు చాలా తక్కువమంది ఉన్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. అందులో ఒకరు ప్రియాంక జవాల్కర్. ప్రియాంక జవాల్కర్ గురించి తెలుగు ప్రత్యేక పరిచయం అవసరం లేదు.. మైండ్ బ్లోయింగ్ లుక్స్ తో కుర్రోళ్లను మెస్మరైజ్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'టాక్సీవాలా'తో హీరోయిన్‌గా పరిచయమయ్యింది ప్రియాంక జవాల్కర్. 'టాక్సీవాలా'లో క్యూట్‌గా తన నటనతో ఆకట్టుకోవడంతో ప్రియాంకకు తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయని ప్రేక్షకులు అనుకున్నారు. అలాగే అందులోనూ అదరగొట్టుందిఅనంతపురంకు చెందిన ప్రియాంక జవాల్కర్ టాక్సీవాలా సినిమా లో తన నటనతో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. టాక్సీవాలా సినిమా తర్వాత కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఎస్ఆర్ కళ్యాణ మండపం సినిమాతో మరోక హిట్ ను తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది.ఆ తరువాత నుండి చిన్న చిన్న గెస్ట్ పాత్రల్లో నటిస్తూ అక్కడే ఉండిపోయింది.. సినిమాలు సూపర్ హిట్ అయినా ఆఫర్లు మాత్రం లేవు. చాలాకాలం తర్వాత మ్యాడ్ స్క్వేర్‌తో యూత్‌ని ఆకట్టుకుంది. అలాగే ఈ బ్యూటీ పనిలోపనిగా కోలీవుడ్ వైపు దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.ఈ ముద్దుగుమ్మ అందాలు చూసి ఒక రేంజ్ లో అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ అలా జరగడం లేదు. సినిమా ఆఫర్లు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టీవ్ గా ఉంటూ తనకు సంబంధించిన లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది ప్రియాంక.

# కాజోల్ హార్రర్ థ్రిల్లర్ Maa డిజిటల్ డెబ్యూ

## ఏ ప్లాట్‌ఫాంలోనో తెలుసా..?




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్ (Kajol. ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా (Maa) సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది.థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్టు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖెరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# యాటకు కదిలే ఘాటీ..



తనదైన దారిలో వెళ్తూనే, తనకుతాను కొత్తగా ఆవిష్కరించుకునేందుకు దర్శకుడు క్రిష్ (జాగర్లమూడి రాధాకృష్ణ) చేసిన ప్రయత్నమే 'ఘాటీ'. చాలామందికి తెలియని ఓ ప్రపంచాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నారు క్రిష్. ఉత్తరాంధ్రలో గంజాయిని, ఒకచోటు నుంచి మరొక చోటుకు తరలించే ఓ తెగ జీవన విధానాన్ని ఈ సినిమాలో చూపించనున్నారాయన. అనుష్కశెట్టి ప్రధాన పాత్ర పోషించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామాలో విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'దస్సోరా.. దస్సోరా.. హూ.. తూరుపు కనుమల నడుమింటి.. కారడవుల్లో కాలెట్టి.. సిరుతై ఉరికే యమ జట్టీ.. యాటకు కదిలే ఘాటీ..' అంటూ ఘాటీల జీవన విధానానికి అద్దం పట్టేలా ఈఎస్ మూర్తి రాసిన ఈ పాటను సాగర్ నాగవెల్లి స్వరపరచగా, గీతా మాధురి, సాకేత్, శృతి రంజనీ ఆలపించారు. అనుష్క, విక్రమ్‌ప్రభు, ఇంకొందరు ఘాటీలు కలిసి గంజా సీక్రెట్‌గా ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ, పోలీసుల నుంచి తప్పించుకున్న సీన్స్ ఈ పాటలో కనిపిస్తున్నాయ్. వైవిధ్యమైన యాక్షన్ డ్రామా ఇదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: మనోజ్‌రెడ్డి కాటసాని.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492